
# వృద్ధాప్యంలో

కృగంటుల మల్లికార్జున




బండి దిగక ముందే జనార్దనం బాబాయి ప్రత్యక్షమయ్యాడు!

'ఆడపిల్లల ప్రజ్ఞంతా మొగుళ్ళకు ముక్కుతాడు బిగించి వెంట తిప్పుకోవటం లోనే వుందమ్మా రుక్కూ! శ్రావణ మంగళవారం నోములకు వస్తున్నా, పుట్టింటికి మొగుడితో వస్తేనే గొప్ప. షష్టి పూర్తికి వస్తావనుకున్నా. నీ మొగుడే వదల్లేదో, మీ అమ్మే వద్దన్నదో నాకు అనవసరం అనుకో. నీ స్నేహితురాలు నీ కోసం కలవరిస్తోంది. ఓ సారి వచ్చి వెళ్తావుగా?'

షష్టిపూర్తి యిటీవలే అయినా జనార్దనం బాబాయి అప్పుడే విచ్చిన మల్లెపూవులా అందంగా ఆరోగ్యంగా వుంటాడు. మాట 'జో' కొడ్తుంటుంది. మనసు తేనే. చిన్నా పెద్దా, బీదా బిక్కీ, కులమత తారతమ్యాలు బొత్తిగా పట్టించుకోని వ్యక్తి. ఊరంతా ఆయనకు ఆప్తులే. సమాన వయస్కులకు సోదరుడు, చిన్నవాళ్ళకు బాబాయ్. ఊళ్ళో ఎవరింటికి అతిథి వచ్చినా, ముందుగా స్వాగతం చెప్పేది-

చివరగా సాగనంపేదీ బాబాయే. ఊళ్ళో ఎవరింట్లో శుభం వచ్చినా, అశుభం వచ్చినా ఆహ్వానాలకు ఎదురు చూడకుండా వచ్చి నడుం బిగించి నిలబడ్తాడు.

చిన్నతనంలో ఎప్పుడో అనాధగా పొట్ట చేతపెట్టుకొని త్వరలోనే దొండపాదులా విస్తరించాడు. మల్లె పొదలా గుభాళించాడు. సిరి సంపదతోపాటు కుటుంబమూ ఎక్కువ వచ్చింది. పిల్లలు ప్రయోజకు లయ్యారు. ఎవరి దోవన వాళ్ళు బ్రతుకుతున్నారు. యివన్నీ గర్వ హేతు



ఒట్టి చేతులతో మావూరు వచ్చాట్ట. మా తాతగారే మొదట్లో ఆశ్రయం యిచ్చారుట. ఆధారం యిస్తే అల్లుకుపోగలిగిన వ్యక్తి. స్వశక్తి మీద ఎనలేని విశ్వాసం వున్న వాడు. శ్రమశక్తి, ఆలోచనాశక్తి రెండూ వున్నవాడు. అంచేత వులు. కానీ బాబాయిలో మంచితనం, అభ్యుదయ దృష్టి పెరగటానికి కారణాలయ్యాయి.

ఊళ్ళో జనం బాబాయిని అదృష్టవంతుడని పొగుడుతారు. ఆయన్ని దయతల్చిన భగవంతుడిని కీర్తిస్తారు. కానీ తన అభివృద్ధికి

తానే కారణం అంటాడు బాబాయ్. భగవంతుడి వూసే ఎత్తడు.

మా నాన్నకు, బాబాయికి యీ విషయం దగ్గరే పేచీ!

"అయితే నువ్వు భగవంతుడిని విశ్వసించవా?"

"అనవసరపు చర్చ అది. విశ్వాసం, అవిశ్వాసం అన్నది ఒక అంశాన్ని గురించి ఆలోచించినప్పుడు కదా ఏర్పడేవి? నా చేతులు, కాళ్ళు, బుర్ర, హృదయం, మనస్సు-యివే నే నారాధించే దైవాలు. మానవుల శ్రమశక్తి, మేధాశక్తులు అద్భుతమైనవి. నా చుట్టూ వున్న జనాభాలో వాటిని పెంచి, మానవతా మూర్తులుగా తీర్చి దిద్దటమే నా మతం- ధ్యేయం. యిక భగవంతుడిని గురించి ఆలోచించే అవసరం నా కేముంది? అంత తీరికెక్కడిది?"

"ఎక్కొచ్చిన వాళ్ళంతా ఇలా 'యిగోయిస్ట్' కబుర్లే చెప్తార్లే! మానవ ప్రయత్నాలకు దైవ సంకల్పం తోడుండాలని గుర్తుంచుకో!"

నాన్న-బాబాయికన్నా రెండేళ్ళు పెద్ద. ఒక తల్లి కడుపున పుట్టిన బిడ్డల్లా మెలిగేవారు. గ్రామ పెత్తనాలు, పదవులు- మా వంశ వారసత్వాలు. అయినా నాన్న హయాంలోనే రాజకీయ పలుకుబడి రాష్ట్ర స్థాయికి విస్తరించింది. అందుకు జనార్దనం బాబాయి ముఖ్య కారణం. నాన్న ప్రతి విషయంలోనూ బాబాయి సలహా తీసుకొనే వాడు. క్రమంగా మంత్రి పదవికూడా వరించింది నాన్నను.

అయితే నాన్నకు భగవత్ శక్తి మీద నమ్మకం జాస్తి. పూజా పునస్కారాలు స్వయంగా చేయక పోయినా డబ్బు ఖర్చు పెడ్తాడు. బాబాలు, యోగులు, సిద్ధులు, సిద్ధాంతులు కూడా ఆయన సలహాదార్లే. అధికారంతోపాటు వారిపట్ల విశ్వాసమూ పెరిగింది. బాబాయి సలహా కాదని, వాళ్ళ సలహాను పాటించి మంత్రి పదవి వూడగొట్టుకొన్నాడు. 'దురదృష్టం' అని సరిపుచ్చుకున్నాడు. కాని ఆయన విశ్వాసాలు సడల్లేదు.

"మీ నాన్న మనసు ముసలిదయిందమ్మాయ్! అందుకే ఆత్మ విశ్వాసం సన్నగిల్లింది. భగవంతుడిపై విశ్వాసం పెరిగింది. నేను యువకుడిని. ఇవాళ కాకపోతే రేపు శారీరకంగా నేను ముసలివాడిని కావచ్చు. కానీ చచ్చిందాకా మానసికంగా యువకుడిగా వుండాలన్నదే నా కోరిక. మీ నాన్న ఎన్ని సోషలిస్టు కబుర్లు చెప్పి ఏం లాభమమ్మా? ఆచరణ

శిలాత్మకమైన ఆదర్శమే అసలైన అభ్యుదయ దృష్టి."


అకస్మాత్తుగా బాబాయికి భార్యా వియోగం జరిగింది. ఆ సంఘటనతో ఆయన దృక్పథంలో మార్పు వస్తుందని ఆశించారు కొందరు. అతనిలో మాత్రం మార్పురాలేదు. కంట తడిపెట్టలేదు కూడా.

అదే బాబాయ్- మా నాన్న అకస్మాత్తుగా చనిపోతే చిన్నపిల్లాడిలా కన్నీళ్ళు పెట్టుకొన్నాడు. ఆ దిగులును, ఒంటరితనాన్ని మర్చిపోతుందని, అమ్మను- నాన్నకు రాజకీయ వారసురాలని చేసాడు. నాన్న మరణం తర్వాత ఏర్పడ్డ భర్తీని, బాబాయ్ రాజకీయాల్లోకి దిగి పూడుస్తాడనుకొన్న వారి అంచనాలు తల్లక్రిందులయ్యాయి.

బండి దిగి ఇంట్లోకి వెళ్ళాను. అమ్మ రాజకీయ పూజలో వుంది. నన్ను చూచి పలకరింపుగా నవ్వి చర్చల్లో మునిగింది.

నాకు చిరాకేసింది. కన్నబిడ్డల ఆత్మీయతా భావనలనే అర్థం చేసుకోలేని వాళ్ళు, ప్రజల భావాలను, కోరికలను ఏం అర్థం చేసుకొంటారు? ఎలా పాలిస్తారు? రాజకీయల మత్తు అలాంటిది కాబోలు!

రాజకీయాల్లోకి అయిష్టంగానే ప్రవేశించినా, త్వరలోనే అమ్మకు ఆ గాలి వంటబట్టింది. అధికారపు



కుర్చీకోసం తాపత్రయ పడుతోంది. నేడో రేపో మంత్రిపదవి ఖాయం అనుకొంటున్నారు. పూజలు, బాబాలు, జ్యోతిష్కులు- అందుకు సాధనాలే కదా?

"ఊరి బాబాయ్‌గారు వాకిట్లోనే ఎదురయినట్లున్నారు? ఏం నీతులు బోధించాడే?"

ఇంట్లోకొచ్చిన కూతుర్ని పలుకరించాల్సిన విధానం అదేనా? ఊర్లో మసలాన్ని సృష్టించింది. అందుకు నాందీ బాబాయ్‌తో శతృత్వం.

ఎవరి సలహానో మరి! ఆ ఏడు వర్షాలు కురవలేదని అమ్మ సహస్ర ఘటాభిషేకం. లక్ష బిల్వార్చన చేయించి, ప్రజా ప్రతినిధిగా వర్షాలు కురిపించాలనుకుంది.

"రాని వర్షంకోసం వున్న కాసిని నీళ్ళను వృధాగా రాతి పాలు చేయటం ఏం విజ్ఞత? రాయిని నీళ్ళతో తడిపితే వర్షం కురిసేలాగయితే, చిన్న చిన్న లింగాలేం ఖర్మ? పెద్ద పెద్ద కొండలు, బండరాళ్ళు మహానదుల్లో మునిగి తేలుతుంటాయి కదా? ఏమిటో.. పిచ్చి!"

జనార్ధనం బాబాయి ఎవరితోనో అన్న మాటలు అమ్మ చెవిన బడ్డాయి. నాన్న అయితే వాదిస్తే వాదించేవాడు. లేకపోతే నవ్వి వూరుకొనేవాడు. అమ్మకు వాదించే సత్తాలేదు. ఊరుకొనే వోర్పూలేదు!

"ఆయనగారి బోడిసలహాలను ఎవరడిగేరో?" అంది కోపంగా.

అభిషేకాలూ, అర్చనలూ జరుగుతున్నంతసేపు బాబాయ్ గుడి ఛాయలకు రాలేదు. అన్న సంతర్పణ సమయానికి నడుముకు గుడ్డబిగించి వడ్డనకు తయారయ్యాడు. అడ్డు చెప్పే ధైర్యం ఎవరికుంది?

భోజనాలయి చేతులు కడుక్కొంటుండగా వురుములు మెరుపులతో కుంభవృష్టిగా వర్షం కురవనే కురిసింది!

"నాస్తికులు బుద్ధి తెచ్చుకోటానికి మంచి అవకాశం కల్పించాడు భగవంతుడు!" బాబాయ్ వినేటట్లుగానే అంది అమ్మ.

"ఏమిటమ్మోయ్, చెల్లెలా! నా మీదేనా ఆ విసురు? అన్నమీద కోపమే! పిచ్చుకలమీద బ్రహ్మాస్త్రాలు వుపయోగించకమ్మా! అయినా పేదలకు అన్నదానం కూడా చేసేవుగా! ఆ ఫలం వూరికే పోతుందా? మంత్రివై, రోజూ పేద సాదలకు, ఈరోజులా కడుపునిండా రెండు పూటలా అన్నం దొరికేలాచూడు. యీ నాస్తికుడు బుద్ధి తెచ్చుకొని ఆస్తికుడవుతాడు."

బాబాయ్ యిలా సామరస్య దోరణిలో మాట్లాడినా అమ్మ ఆ

విషయాన్ని అంతటితో వదిలేయ లేదు. రాజకీయకక్షను పెంచు కొంది. ఊరిని చీల్చింది. బాబాయ్ పట్ల ద్వేషాన్ని జనానికి నూరి పోసింది.

"రుక్కూ! నీతితప్పిన వాళ్ళే నీతులు చెప్తారు. సిగ్గుపడాల్సిన వాళ్ళే సిగ్గువిడిచి స్వేచ్ఛగా తిరుగు తారు. భగవంతుడిపైనే విశ్వాసం లేనివాళ్ళకు తోటి మనుష్యులపైనా, నీతి నియమాలపైనా విశ్వాసం వుంటుందనుకోటం పొరపాటు కదూ! ముసలాడని పూర్వపు చను విచ్చకు. హైమకథ కళ్ళముందు కన్పిస్తోందిగా?"

హైమవతి నాకన్నా నాలుగేళ్ళు పెద్ద. అయినా నాకు బాగాస్నేహం. బాబాయ్ అంటే మొదటినుంచి ఆరాధన. ఆయన కబుర్లంటే చెవి కోసుకొనేది.

ఉన్నట్లుండి హైమ పేల్చిన డైనమైట్‌కు ఊరంతా భూకంపం వచ్చినట్లయింది. జనార్దనం బాబాయిని ప్రేమించింది. పెళ్ళి చేసు

## రచయితలకు మనవి

'విజయ'లో ప్రచురణార్థం పంపే కథలు, నవలలు, కార్టూన్స్, జోక్స్, వ్యాసాలు-ఏవైనా సరే ప్రచురణార్హం కాని వాటిని తిప్పి పంపగోరు వారు, తగినంత పోస్టేజీ అంటించిన కవర్లను జత చేయవలసిందిగా కోరుతున్నాం. అప్పుడే నిరాకరించిన వాటిని తిప్పి పంపటం జరుగుతుంది. ఆ తర్వాత ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపి ప్రయోజనముండదు. 'బాపు అభిమానుల పేజీ'లో పాల్గొనే పాఠకులు, తమ సంభాషణలను కార్డుమీద వ్రాసి పంపితే చాలు.

రచనలు పంపవలసిన చిరునామా:

ఎడిటర్,

'విజయ'

80-ధనలక్ష్మి కాలనీ,

మద్రాసు-600 026.

కొంటుంది. అదీ కథ.

"ఏమిటే హైమా! నీ కి పిచ్చి? అయన వయసెక్కడ- నీ వయసెక్కడ?"

"యువకుల్లోయువకుడేఆయన అయన ఆలోచనలు, మనసు, బుద్ధి-యవ్వనంగా వున్నాయి."

"మరి శరీరం—రూపం?"

ఫిలసాఫిక్‌గా నవ్వింది హేమ!

"నాకళ్ళతో చూడవే ఆయన్ని. అందంగా కన్పిస్తాడు."

యిక ఏం మాట్లాడను? దాని పిచ్చికి మందేముంది?

బాబాయి కూడా దానికి చెప్పి చూచాట్ట. తనని పెళ్ళి చేసుకోక పోతే ఆత్మహత్య చేసుకొంటానని బెదిరించిందట! ఆయన మాత్రం ఏం చేయగలడు?

షష్టిపూర్తితో పాటుగా బాబాయికి రెండో పెళ్ళయింది!

ఆ ప్రేమ వివాహానికి వద్దామని ఎంతో ప్రయత్నించాను. అమ్మ పడనిస్తుందా? కనీసం యిప్పుడన్నా ఆ విచిత్ర దాంపత్యాన్ని కళ్ళారా చూద్దామని కోరిక పడ్డాను. కాని అమ్మ యీసారి కూడా సైంధవుడి పాత్ర వహించింది.

హైమే వచ్చి నన్ను మాట్లాడిస్తే పిగ్గేసింది. తన దాంపత్య జీవితంలో సుఖాల్ని వర్ణించి చెపుతుంటే దాని అదృష్టానికి అసూయ వేసింది కూడా!

* * *

అమ్మ మంత్రి అయిన సందర్భాన్ని పురస్కరించుకొని మా వూళ్ళో చాలా పెద్దఎత్తున అమ్మకు సన్మాన కార్యక్రమం తలపెట్టేరు. ఆ మిషపైన మా ఆయనతోపాటు చాలా కాలం తర్వాత వూళ్ళో కాలు పెట్టేను.

కారు దిగంగానే జనార్దనం బాబాయి ఆహ్వానం చెప్పలేదు.

సన్మాన సంరంభంలో కూడా ఆయన జాడే కన్పించలేదు. అమ్మనే అడిగేను.

"శుభమా అని నాకు సన్మానం జరుగబోతుంటే నీకు ఆయనగారు గుర్తు కొచ్చారుటే? సమాజాన్ని భ్రష్టం చేయటానికి ప్రయత్నించే వాళ్ళు చివరికి భ్రష్టులుకాక తప్పుతుందా?"

అమ్మ మాటల్లోని విషం- బాబాయిని చూడాలన్న నా కోరికను పెంచింది!

* * *

ఇల్లు నిశ్శబ్దంగా వుంది. హఠాత్‌గా ప్రవేశించి బాబాయిని, హైమను ఆశ్చర్యపర్చాలన్న

(మిగతా కథ 79వ పేజీలో)

(వృద్ధాప్యం ............... 16వ పేజీ తరువాయి)

కోరిక కలిగింది. ఆ సమయంలో ఆ జంట ఏం చేస్తుంటారో?

"చింత చచ్చినా పులుపు చావ లేదు. సాగినంతకాలం సాగించు కొన్నారు. ఇక నోరు మూసుకు పడుండండి. మీ నాస్తికత్వమే నా బతుకుని ఇంతవరకు ఈడ్చు కొచ్చింది."

తప్పించుకు పారిపోదామను కొంటుండగా హైమ చూడనే చూచింది. "రుక్కూ!" అని పిలుస్తూ బయటికొచ్చింది. మహాభక్తురాలి వేషంలో వుంది. ఎంత మార్పు?

"ఊరంతా చెప్పినా వినకుండా ఈ ముసలాడిని పెళ్ళి చేసుకొన్నం దుకు భగవంతుడు మంచి శాస్తి చేసేడే నాకు. రాక రాక వచ్చావు. మా దాంపత్యవైభోగం చూచి పో!"

మొగుడిని కొట్టి మొరపెట్టు కొన్న చందంగా వుంది దాని ధోరణి! ఎలా ఓర్చారటం? శ్రోత నయ్యాను.

హైమకు బాబు పుట్టేడు. జబ్బు చేసింది. వైద్యానికి నయం కాలేదు. దేవుళ్ళకు మొక్కుకుంది. ముడు పులు కట్టుకొంది. రోగం కుదిరింది. కానీ ముడుపులు తీరుద్దామంటే ససేమిరా అని మొరాయించాడు బాబాయ్. భార్యకు ఉపన్యాసా లిచ్చాడు.

ఒక రోజు ఉన్నట్లుండి స్వల్పంగా జబ్బుచేసి బిడ్డ కాస్తా పోయాడు.

స్త్రీ సహజంగానే హైమపట్ల జాలి కలిగింది. ఓదార్చాను.

కానీ బిడ్డ చావుకు బాబాయ్ మొక్కు చెల్లించక పోవటమే కారణమన్న దాని మూఢత్వం నాకు నచ్చలేదు.

"పెళ్ళికి ముందు మనసుకు, బుద్ధికి యవ్వనం అన్నావు. అప్పుడే నీ మనసుకు వార్ధక్యం వచ్చిందా?"

"నీకు అర్థం కాదులే. ఆయన ధోరణి ఆయన్నే కట్టి కుడుపు తోంది. వెళ్ళి చూడు!"

బాబాయ్ మంచంలో పడి ఉన్నాడు పెరిగిన గడ్డం-మొహంలో కళను మింగేస్తున్నది. తెల్లబట్టలు మాసిపోయి ఉన్నాయి. కానీ ఆ కళ్ళు యవ్వనంతో ప్రకాశిస్తు న్నాయి. నవ్వుతోనే ఆహ్వానిం చాడు. కాళ్ళు చేతులు పడిపోయా యని తెలుస్తోంది.

"మంచంలో నుంచి లేవలేడు గాని, మహాసభల్లో మాట్లాడాలని

నవ్వేసేట్టున్నాడు గోపాలం.

"మీరూ...." అంది ఆ అమ్మాయి గోపాలాన్ని సందేహంగా చూస్తూ.

"క్రింద వాటాలో-అదే గదిలో నిన్న చేరాను" మహాపరాధం చేసినవాడిలా అన్నాడతను.

"అంటే-మెట్లకింద...."

"ఆఁ....అదే"

గోపాలం వాలకమూ, ఆ మాట తీరూ ఆ అమ్మాయిలో ఉత్సుకతను రేపుతున్నాయి. "సారీ అండీ....రాజు ఎంత చెప్పినా వినడు. మేముంటున్నది ఈ పైనే ఆ చివరి వాటాలో. నేను రాజును జాగ్రత్తగా పడుకోబెడతాను. కట్టి వేస్తే ఊరుకోడు. క్రింద మిగతా వాటాల్లోకి వెళ్ళడు. అదేమిటో మెట్లక్రింద గది అంటేనే వీడికి... సారీ అండీ!"

మెల్ల మెల్లగా తలకెక్కింది గోపాలానికి. "ఐతే ఇది పెంపుడు కుక్కా?"

"నేనే పెంచుతున్నా" అందా అమ్మాయి కుక్కను మరింత హత్తుకుంటూ.

"సారీ అండీ! నాకు తెలీదు" గోపాలం చప్పున అన్నాడు. చేతిలో కర్రను క్రిందికి జార్చేశాడు. "నిజంగా నాకు తెలీదు. అది- నా గదిలోకొచ్చి- మరే తలుపు వేసేస్తే గాలి రాదు. తలుపు తెరిస్తేనేమో ఇదొచ్చేస్తోంది. వచ్చి..."

"రాజు సంగతి నాకు తెలుసులెండి. మనిషితోడు కావాలి."

"మీ కుక్క అని తెలీదు నాకు. వెరిసారీ!" కింద పడేసిన కర్రకేసి వోరగా కూడా చూసే ధైర్యం లేకపోయింది గోపాలానికి.

సన్నగా నవ్వుతూ వోరగా అతనివేపు చూసింది ఆ అమ్మాయి.

"నాపేరు గోపాలం" అన్నాడు గోపాలం. ఎందుకు చెబుతున్నాడో తెలియకుండానే.

"నా పేరు వసంత! బియస్సీ చదువుతున్నాను" అంది ఆ అమ్మాయి, సన్నటి నవ్వును తల వంచుకుని కొనసాగిస్తూ.

"కింద భలే ఉక్కపోసేస్తోంది" అన్నాడు గోపాలం.

"మరే-ఇక్కడ కాస్త నయం" అంది వసంత. "చూశారా! రాజుకి మనిషి తోడు కావాలి. ఎలా పడుకున్నాడో చూడండి! మిమ్మల్ని డిస్టర్బ్ చేశాడు కదూ! ఏమీ అనుకోకండేం?...."

"భలేవాళ్ళే!"

* * *

ఆపైన ఎలాగైనా సాగవచ్చు, ఎలాగైనా ముగియవచ్చు. అక్కడాక ప్రేమకథ మొదలయింది. ●